నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 12, 2023
MAHABUBABAD
పేజీలు : 12
PAGES




కంతాయపాలెంలో బతుకమ్మలతో మంత్రి ఎర్రబెల్లికి స్వాగతం పలుకుతున్న మహిళలు

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి..

- సీఎం కేసీఆర్ పాలనలోనే పండుగలా వ్యవసాయం
- చుట్టపు చూపుగా వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోగానే మళ్లీ అమెరికా వెళ్తుంది
- ఈ ప్రాంతంపై కనీస అవగాహన లేని వారికి ఓటేస్తారా?
- పాలకుర్తిని అభివృద్ధి చేసింది నేనే..
- ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

5




తొర్రూరు మండలం గుర్తూరులో మంత్రి దయాకర్‌రావు ప్రచార ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

# గడపగడపకూ బీఆర్ఎస్

బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ పల్లెలు, పట్టణాల్లో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఊరూరా గడపగడపకూ వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు. పదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం, ప్రస్తుత మ్యానిఫెస్టోను వివరిస్తూ తమను ఆశీర్వదించాలని కోరుకుంటున్నారు. ముఖ్యంగా సన్నబియ్యం, రూ.400కే గ్యాస్ సిలిండర్, పేదింటి మహిళలకు నెలకు రూ.3వేలు, రూ.15 లక్షల పరిమితితో ఆరోగ్యశ్రీ, రూ.5 లక్షల కేసీఆర్ బీమా వంటి పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్తున్నారు. శనివారం తొర్రూరులో బీఆర్ఎస్ పాలకుర్తి అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, నర్సింహులపేట మండలంలో బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి ఎమ్మెల్యే రెడ్యానాయక్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తుండగా, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఇప్పుడిప్పుడే ప్రారంభిస్తున్నారు.

*-మహబూబాబాద్, నవంబర్ 11*
*(నమస్తే తెలంగాణ)*

### అభివృద్ధిని వివరిస్తూ.., మ్యానిఫెస్టోను చూపిస్తూ..

- ఊరూరా, వాడవాడలా హోరెత్తుతున్న బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం
- ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న నేతలు
- పాలకుర్తిలో ఎదురులేని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- మహబూబాబాద్‌లో ప్రతి గడపనూ తడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్
- డోర్నకల్‌లో చివరిసారి ఆశీర్వదించాలంటూ రెడ్యా ప్రచారం

2



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## కాంగ్రెస్‌కు ఓటేసి ఆగంకావద్దు

- కేసీఆర్ పాలనలోనే తండాల్లో సకల సౌకర్యాలు
- రేవంత్‌రెడ్డికి గిరిజనులు బుద్ధి చెప్పాలి
- సంక్షేమ పథకాలపై ఊళ్లలో చర్చ జరగాలి
- అధికారంలోకి రాగానే మ్యానిఫెస్టోను అమలు చేస్తాం..
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

10

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ ఖతమే..

- పేదలకు మేలు చేసేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో
- కేసీఆర్ అంటే నమ్మకం.. కాంగ్రెస్ అంటే నాటకం
- ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా..
- బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్

2



నర్సింహులపేట: కొమ్ములవంచలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

## రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

- నియోజకవర్గాన్ని తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే..
- అతి తక్కువ కాలంలోనే ఇల్లెందులో అద్భుతమైన అభివృద్ధి
- కారేపల్లి ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్

3



వృద్ధులను ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్